నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 25, డిసెంబర్ 2023
పేజీలు: 04

# రావినూతలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



బోనకల్, మాగి ముఖేష్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:

బోనకల్లు మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులైన గౌ శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క మిగతా 2లో..



## అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఏం చేశారో?

# అనే శీర్షికకు స్పందన

## నేటి ఫోకస్‌న్యూస్ ఎఫెక్ట్‌తో కదిలిన జిల్లా అధికార యంత్రాంగం

- చిన్నారులను చదివించే బాధ్యత మాది?
- గూడు, గూడు లేని ఆదుకునే దిశగా అధికారుల ప్రయత్నాలు..
- అంతా మీ దయ అంటూ ఫోకస్ న్యూస్‌తో మొరపెట్టుకున్న ఆ అభాగ్యులు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 24:

ఈ నెల 20న అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఏ పాపం చేశారో? అన్న కథనానికి జిల్లా యంత్రాంగం కదిలిచ్చింది. పొట్టకూటి కోసం సంవత్సరాల క్రితం భద్రాచలం నుండి అచ్చంపేటకు వలస వచ్చిన ఆ అభాగ్యులను మిగతా 2లో..





# ఘనంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం

ఉమ్మడి మెదక్ (నేటి ఫోకస్ న్యూస్)-భామిని రఘుపతి డిసెంబర్ 23:

సంగారెడ్డి జిల్లా సదాశిపేట మండలం గ్రామము వెంకటాపురం శ్రీ పద్మావతి గోద సమేత అద్భుత వెంకటేశ్వర స్వామి వారి ముక్కోటి ఏకాదశి మహోత్సవం ఆదివారం రోజున జరిగిన కార్యక్రమమును ఉదయము నాలుగు గంటలకు మేలుకొలుపు మిగతా 2లో..

## రేవంత్ మిత్ర మండలి సభ్యుల

# ప్రత్యేక పూజలు

## జెర్రిపోతుల మైసమ్మకు మొక్కు చెల్లించుకున్న సభ్యులు

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-జి.శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 24:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిత్రమండలి సభ్యులు జెర్రిపోతుల మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జెర్రిపోతుల మైసమ్మకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి, పొట్టేళ్లతో దావత్ ఏర్పాటు చేశారు. వనపర్తిలో రేవంత్ రెడ్డికి ఉన్న మిగతా 2లో..






# రావినూతలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా ఏర్పాటు చేసిన క్రిస్టమస్ కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సభలో నందినివిక్రమార్క మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎలప్పుడూ ప్రేమను,కరుణను,క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు.ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నాయకులు, ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాల్లు,యువజన నాయకులు, అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఏ పాపం చేశారో? అనే శీర్షికకు స్పందన





(మొదటి పేజీ తరువాయి..)

హక్కుల చేర్చుకునే నాదుడే లేకపోయారు. కనీసం రెక్కాడితే గానీ డొక్కాడని ఆ కుటుంబం రోజులు ఆకలితో అలమటిస్తూ కన్న పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టకుండా చాలీచాలని తిండి తింటూ రోజులు గడిపామన్నారు. ఆదివారం రోజు పొట్టకూటి కోసం వలస వచ్చిన భారతి, వెంకటేశ్వర్లు ఫోకస్ న్యూస్ వారి దగ్గరికి వెళ్ళి అడగగా...., అంతా మీ దయ సార్ మీరు చేసిన సహానికి జిల్లా అధికారులు స్పందించి మా పిల్లలను బడిలో చేర్పించేందుకు ముందుకొచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ఆధార్, రేషన్, ఓటర్ ఐడి కార్డు లేక ఇబ్బందులు పడుతున్న మమ్ముల్ని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్కటి మీకు చేరే విధంగా చూస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. నేటి ఫోకస్ న్యూస్ ద్వారా మమ్ముల్ని గుర్తించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.



# రేవంత్ మిత్రమండలి సభ్యుల ప్రత్యేక పూజలు..



(మొదటి పేజీ తరువాయి..)

సానిహిత్య సంబంధాలతో రేవంత్ రెడ్డి మిత్రులు ఆయన గెలుపొంది ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తే ప్రత్యేక పూజలు చేస్తామని గతంలో జెర్రిపోతుల మైసమ్మకు మొక్కుకున్న మొక్కు ప్రకారం ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తిరుపతి రెడ్డి తన స్నేహితులను పేరుపేరుతో ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మిత్రులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి ఆయనకు శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి సభ్యులు వంశీధర్ రెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, రేవంత్ రెడ్డి క్లాస్మేట్స్ జిల్లెల సురేందర్ రెడ్డి, జక్కుల రాములు యాదవ్, రఘువీర్ రెడ్డి జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, మాజీ పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, దేవదాస్ శ్రీనివాస్ రెడ్డి, భాను ప్రసాద్, గోనూరు రాజు, యాపర్ల రాంరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాసరెడ్డి, గుట్ట రవి సాగర్, పోలీసు శ్రీనివాస్ యాదవ్,ఎలక్ట్రిసిటీ వెంకట్, చిన్న రవి సాగర్, అమరేందర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం..

(మొదటి పేజీ తరువాయి..)

ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శనము గావించి వచ్చిన భక్తజనులకు ఎలాంటి లోటు పాటు లేకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు సహాయ కార్యకర్తలు చక్కగా ఏర్పాటు గావించినారు సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా చక్కటి ప్రదర్శనలు చేయించినారు తదుపరి కోలాటం రంగోలి కార్యక్రమము నిర్వహించి వారికి ప్రోత్సాహము కల్పించుటకు ప్రోత్సాహితులకు బహుమతులను సమర్పించబడును. రాత్రి వేళలో చక్కటి రంగురంగుల దీపములతో పూలమాలలతో అలంకరించి భక్తజనులకు కండ్ల పండుగ కనబరచి చక్కటి తోరణము గావించినారు. ఇందుకు గాను అధ్యక్షులు, శ్రీ వెంకటేశం, మరియు కార్యకర్తలుపాల్గొని కార్యక్రమానికి సహకరించినారు వారికి ధన్యవాదములు తెలిపినారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ ముందంజలో ఉండాలి

◆ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 24:

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అన్ని విధాల సిద్ధంగా ఉండాలని వన పర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్ద మందడి మండలం ముందరి తండాలో ఏర్పాటుచేసిన సమావేశం లో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు.మొదటినుంచి తనకు అండగా నిలిచి తన విజయానికి అహర్నిశలు కష్టపడిన ముందరి తండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ముఖ్య నాయకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజక వర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రమిం చారని అలాంటి వారినందర్నీ గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు.



నవంబర్ 30వ తేదీ నాటికి తన వెంట ఉన్న ప్రతి ఒక్కరిని మర్చిపోలేనని స్థానిక సంస్థల్లోనూ వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని గ్రామాల్లోని నాయకుల సమాలోచనల మేరకే ముందుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన సూచించారు.అనంతరం గ్రామ సర్పంచ్ జయంతి శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు %దీ=ూ% పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సక్రూ నాయక్ గ్రామ వార్డు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు

◆ ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ జగత్ పల్లి డిసెంబర్ 24:

ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందవచ్చునని విద్యార్థులు చదువుతూపాటు క్రీడలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హాలో జిల్లాల నుంచి హైదరాబాద్ షాద్నగర్ జడ్చర్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డి వరంగల్ నిజామాబాద్ నాగర్ కర్నూల్ గద్వాల నిర్మల్ మెదక్ ఆసిఫాబాద్ ఖమ్మం జిల్లాల నుంచి 1800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని గెలిచిన ఓడిపోయిన విజేతలకే ఎక్కువ పట్టుదల ఉంటుందని ప్రతి ఒక్కరు గెలుపు ఓటములపై దృష్టి సారించకుండా క్రీడలపై శ్రద్ధ వహించి విజయం సాధించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్ కుమార్ రెహమతుల్లా శేఖర్ రాము సురేందర్ రాఘవేంద్ర నరేందర్ జంపన్నలతోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం ఆధ్వర్యంలో

# గీత కార్మిక సభ్యుల సమావేశం

బోనకల్లు,మాగి ముఖేష్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:

బోనకల్ మండలం ఆలపాడు గ్రామంలో గీత కార్మిక సంఘం భవనంలో గీత కార్మిక సభ్యులు సమావేశం ఆలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో తాటి చెట్లను గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందు ల సత్యం ఆధ్వర్యంలో గీత కార్మికుల తాటి చెట్లను పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను గీత కార్మికులకు అమలు చేయాలని త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, కందుల శ్రీనివాసరావు, మరీదు వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు,మంద చిన్నరామయ్య,మరీదు మంగయ్య, మరీదు రోశయ్య, మరీదు రవి, మరీదు రాంబాబు,మంద అచ్చయ్య,డ్రైవర్ బండి ఊపి, నరసింహులు,నరేష్,అరవపల్లి గోపి, మరీదు రామకృష్ణ,మంద వెంకటేశ్వరరావు,మంద నరసింహా రావు, మరీదు వేణు, నాగసాయి, తోట వెంకన్న,బొమ్మ గాని సాంబయ్య, మరీదు వీరబాబు, సురభి వెంకటేశ్వర్లు, మరీదు సైదేశ్వరరావు, మరీదు గురుమూర్తి,మరీదు కృష్ణయ్య, కందుల వెంకయ్య, మరీదు వెంకటేశ్వరరావు,మరీదు సైదులు, మరీదు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

మాడుగులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 24:

మాడుగులపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక అధిపతి కట్ట శేఖర్ రెడ్డి తల్లి కట్ట జానమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇరువురు కలిసి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాడుగులపల్లి ఎం పీ పీ పోకల శ్రీవిద్య రాజు, నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పాల్గొన్నారు.



# కరెంటు షాక్‌తో పాడి గేదె మృతి

మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 24:



మండలంలోని గోపాలపురం గ్రామపంచాయతీ ఆమ్లెట్ అయినా బోడోను భాయ్ పల్లెలో కరెంటు షాక్ తో పాడి గేదే మృతి చెందింది. రోజువారీ మాదిరిగానే నల్లబోతు లింగమ్మ గేదెలను మేపుకుంటూ సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే తరుణంలో రోడ్డు వెంబడి ఉన్నటువంటి కరెంటు స్తంభంకి ట్రాన్స్ఫార్మర్ బిగించి ఉండడంతో స్తంభానికి ఎర్త్ రావడం వలన అటు నుంచి వస్తున్నటువంటి గేదె స్తంభానికి తగలడంతో గేదెకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్ఫార్మర్ బిగించిన స్తంభానికి ఎలాంటి కంచ కానీ తగు జాగ్రత్తలు కానీ తీసుకొని అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదె మృతి చెందిందని నల్లబోతు లింగమ్మ ఆరోపించారు. గేద యొక్క విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని బాధితురాలు తెలిపారు.

# నిరుపేదలకు మధిర సేవా సమితి దుప్పట్ల పంపిణీ

మధిర,మాగి ముఖేష్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:

హానీఫ్ (బేకరీషాప్),యజమాని వారి కుమారుడు చిరంజీవి" మింజాన్ జన్మదిన సందర్భంగా నిరుపేదలకు వయోవృద్ధులకు ఈ చలికాలం వాతావరణ పరిస్థితులకు తట్టుకునేందుకు "దుప్పట్లు" పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా విచ్చేసిన మిత్రులు చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు,సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు,కోమటిడి శ్రీనివాసరావు,మిర్యాల కాశి విశ్వేశ్వరరావు,వందనపు శ్రీనివాసరావు,యర్రా లక్ష్మణ్, కోమటి సుధాకర్,సిమ్మర్స్ సభ్యులు జింకల కోటేశ్వరరావు, చుక్కా రాంబాబు,ఆవుల సంతోష్ కుమార్, బజాజ్ సాంబి రెడ్డి, సైదా (టీవీ మెకానిక్),ఖాదర్ (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్), దాచేపల్లి రాము, పిల్లలమర్రి ప్రసాదు (ఏసీ మెకానిక్ ఆజాద్ రోడ్డు) కొత్త మాసురామారావు,దొడ్డ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# యువకుడి అదృశ్యం

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:

యువకుడు అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పేర్ల అరవింద్ 19 ఈనెల 18న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు



గురైన కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించారు. తెలిసిన బంధువుల ఇంట్లో గాలించారు. ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి పేర్ల బాబు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తండ్రి పేర్ల బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.





# ఉజ్వల కళాశాలలో అండర్-19 రాష్ట్ర కరాటే పోటీలు

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ం భామిని రఘుపతి 24 డిసెంబర్**

సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలో ఉజ్వల జూనియర్ కళాశాలలో అండర్ 19 రాష్ట్ర కరాటే పోటీలు 67 వ స్కూల్స్ అండ్ గేమ్స్ అండ్ ఫెడరేషన్ ప్లస్ టు రాష్ట్రస్థాయి కరాటే పోటీలు సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలో అండర్ 19 కరాటే పోటీలు ఉజ్వల జూనియర్ కళాశాలలో 22/12/2023 నుండి 24/12/2023 వరకు పట్టణంలో నిర్వహించడం జరిగినది ఈ యొక్క పోటీలో హెచ్ జి ఎఫ్ ప్లస్ టు సెక్రెటరీ గారు శ్రీ గణపతి ఆధ్వర్యంలో పోటీలో నిర్వహించడం జరిగినది ఈ యొక్క పోటీలలో అన్ని జిల్లాల నుండి వెయిట్ కేటగిరి ప్రకారము మొత్తం 220 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగినది ఈ యొక్క పోటీలలో గెలుపొందినటువంటి గోల్డ్ మెడలో సాధించిన విద్యార్థులు లేక విద్యార్థినులు పంజాబ్లో



జాతీయ స్థాయి పోటీలకు పాల్గొనున్నారు ఇక్కడ జరుగుతున్నటువంటి కరాటే పోటీలలో ముఖ్యంగా శ్రీ చందర్, కే శంకర్ గౌడ్, సతీష్ ఆధ్వర్యంలో, పోటీలు జరుపబడును ఇక్కడున్నటువంటి అన్ని కార్యక్రమాలకు ధనరాజ్ ఆధ్వర్యంలో జరుగుచున్నవి ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు పిచ్చయ్య, దత్తాత్రేయ చారి, మహేష్,ప్రశాంత్, ఎండి నదీమ్, భాగ్యరాజ్, పవన్, రాజేశ్వరి చౌహన్, సంధ్య, శాలిని, మీరాన్,సైదులు, బాలాజీ పాల్గొన్నారు. ఉజ్వల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఉజ్వల కళాశాల వేదిక రావడం గర్వకారణంగా భావిస్తున్నామని అన్నారు ఈ పోటీలో విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు పర్వత పొందిన విద్యార్థులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా రాణించి తెలంగాణ రాష్ట్రం యొక్క పేరును జాతీయస్థాయిలో చాటాలని ఈ కరాటే క్రీడ కావడం స్వీయ రక్షణతో కాకుండా భవిష్యత్తులో వారి ఉద్యోగ కల్పనలో ఈ సర్టిఫికేట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ క్రీడా విద్యార్థినీ విద్యార్థులను శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా భావిస్తానని మా యొక్క కళాశాల నుండి గెలుపొందినటువంటి అక్షిత, భవ్య శ్రీ వారిని అభిమానించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ చింత సాయి మాట్లాడుతూ కింగ్ నేషనల్ గేమ్స్ లో కూడా రాణించాలని విజయం సాధించినటువంటి విద్యార్థులకు గోల్డ్ మెడ సిల్వర్ మెడల్ అందించినారు పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ గురు స్వామి వెంకటేశ్వర శర్మ చేతుల మీదుగా

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

- నవీన్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో పాల్గొన్న భక్తులు, స్వాములు
- తత్వ మహిగా కొలిచే ఏకైక దైవం అయ్యప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సీనియర్ గురుస్వామి శ్రీ వెంకటేశర్మ



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:**

సకల దేవతలలో రక్తమసిగా ప్రపంచ వ్యాప్తంగా పూజలు అందుకునే ఏకైక దైవం హరిహరసుతుడు అయ్యప్ప శ్రీ ధర్మశాస్త్ర అని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సీనియర్ గురుస్వామి సి వెంకటేశర్మ తెలిపారు.ఆదివారం రాత్రి పా ఠశాల ఆవరణలో పట్టణానికి చెందిన వ్యాపారి చిదురాల నవీన్ తన కుమారుడు మాల వేసిన కన్ని స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజను భారీ ఎత్తున ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా సీనియర్ గురుస్వామి శ్రీ వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, సుగంధ ద్ర వ్యాల, వివిధ రకాల ఫలాబాభిషేకాలు శాస్త్రం గా వేదమంత్రాలు నడుమఘనంగా చేశారు. అయ్యప్ప స్వామి చరిత్ర , 18 మెట్లలో కొలు వైన దేవతల స్వామివారి మాల ధారణ విశిష్టతను, స్వాములు ఆచరించాల్సిన నియమ నిబంధనలను పూర్తిగా వివరించారు. త్వరలో డివిజన్లోనే కాకుండా వివిధ ప్రాంతాల నుండి సుమారు 1000 మంది అయ్యప్ప మాలదారు లు, సివిల్ స్వాములు పాల్గొన్నారు. తొర్రూర్ ప్రాంతంలో 33 సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షను తీసుకొని భక్తి శ్రద్ధలతో పూజారి కార్యక్రమాలు వారి శక్తి మేరకు పడిపూజలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఏ దేవతకు లేని విశిష్టత అయ్యప్పకు ఉంటుందని స్వామి మాల వేసుకుని జల్లిక బీద వర్గాలకు తేడా లేకుండా తన పేరుతోనే స్వామి అని పిలిపించుకోవడం అది అయ్యప్ప స్వామి దీక్ష ప్రత్యేకత ఉంటుందని చెప్పారు. ఆహుతులైన అయ్యప్ప స్వామి దీక్ష మాలదరులనే కాకుండా, దీక్షలో లేని అందరి భక్తులను వెంకటేశ్వర్లు ఆలపించిన భక్తి గీతాలు, స్వామివారి మహిమ భక్తులు ఆచరించాల్సిన విద్య విధానాలు చెప్పిన విధానం ఇంతగానో మంత్రముగ్ధులను చేశా యి. మాల దహన చేసుకునేవారు ధాంబికాలకు కాకుండా, భక్తిశ్రద్ధలతో వ్రత నియమాలను పాటించేవారు స్వామివారి అనుగ్రహానికి పాత్రు లు అవుతారన్నారు. పడి పాట,పడిపూజ పాట లు పడిన వెలిగించారు. హరివరాసనం, నౌక పాటలు ఆలపించి పడిపూజ పరిసమాప్తం చేశా రు. భక్తులందరికీ అయ్యప్ప అనుగ్రహం ఉం డాలని వేడుకున్నారు. పడిపూజ నిర్వాహకులు చిదురాల నవీన్ కుమార్ సతీమణి గీత, కుమారులు వారి కుటుంబ సభ్యులతో సహా, కొనగంటి కృపాకర్ రాజు, అయ్యప్ప మందిర నిర్వాహకులు రేణిగుంట్ల శివ, సంతోష్ శర్మ, సీనియర్ గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు చిదురాల నవీన్ స్వామి స్నేహితులు బందు వర్గం పాల్గొన్నారు.

# గోవులను పరిరక్షించుకోవాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 24:**

భారతదేశ సంస్కృతి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కారణభూతమైన గోవులను పరిరక్షించుకోవాలని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు.మండలంలోని హరిపిరాల శివారు దుబ్బ తండాలో ఆదివారం సోమేశ్వర గో సంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో 10 మంది రైతులకు ఉచితంగా లేగ దూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతిలో గోవుకు కీలక పాత్ర ఉందని, అందుకే ఆవును కామధేనువు, గోమాత గా పేర్కొంటామని తెలిపారు.భారతీయులు పా శ్చాత్య సంస్కృతి వ్యామోహంలో పడిపోవడం వల్ల దేశంలో వైదిక సంప్రదాయాలు అంతరిం చిపోతున్నాయన్నారు. ఆవును కౌగిలించుకుంటే వ్యక్తిగత, సామూహిక ఆనందం పెరుగుతుం దన్నారు. సర్వదేవతా స్వరూపమే గోవు అని, 33 కోట్ల దేవతలకు నిలయం గో శరీరం అని తెలిపారు. రాష్ట్రంలో పశుగ్రాసం కొరత ఉన్నందున గోశాలలకు ఉచితంగా పశుగ్రాసం, నీరు అందించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గో సంరక్షకులకు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ టికెట్లను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోశాల రాష్ట్ర అధ్యక్షుడు గాడిపల్లి రాజేశ్వర రావు , సర్పంచ్ విజయ్ కుమార్, గజ్జెల రాధాకృష్ణ , గోశాల నిర్వాహకులు అజ్మీర సంతోష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆప్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధం పుల్లయ్య

**నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 24 బోనకల్లు మాగి ముఖేష్ ప్రతినిధి:**

ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన కార్యాలయం లో రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నూతన కార్య వర్గ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశం కి ముఖ్య అతిథిగా ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిండి సుధాకర్ హాజరై నూతన కార్య వర్గ సభ్యులకు బాధ్యతలు ఇవ్వటం జరిగింది దానిలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం పుల్లయ్య కు జిల్లా స్థాయిలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఆప్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలియ చేశారు.ఈ పదవి నాపై వున్న బాధ్యత ను పెంచింది అని భవిష్యత్ కార్యాచరణ పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యలా ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్ళి ప్రశ్నించే విధంగా కృషి చేస్తానని తెలియ చేశారు.

